మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి

● ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, డిసెంబర్ 24 : తిరుమలగిరి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీలో అన్ని సమస్యలు పరిష్కరించుకొని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకోవాలని మున్సిపాలిటి పాలక వర్గాన్ని ఆయన సూచించారు. అనంతరం అన్ని వార్డుల సభ్యులతో ఆయా వార్డుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌పర్సన్ అనసూయ, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గణపవరం విద్యార్థినులు

బి.దీపిక

కె.దాక్షాయని

కోదాడ రూరల్, డిసెంబర్24 : మండల పరిధి గణపవరం ఉన్నత పాఠశాలకు చెందిన బి.దీపిక, కె.దాక్షాయని రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన్నట్లు మంగళవారం హెచ్ఎం డి.వెంకటేశ్వర్లు, పీడీ జి.రవి తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 27 నుంచి 30 వరకు జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరపున వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థినులను గ్రామానికి చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని వినతి

మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయకు వినతి పత్రం అందజేస్తున్న బస్ డిపో సాధన సమితి సభ్యులు

తిరుమలగిరి, డిసెంబర్ 24 : తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయకు మంగళవారం బస్ డిపో సాధన సమితి సభ్యులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన సమితి అధ్యక్షుడు కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరి దినదినాభివృద్ధి సాధిస్తున్నదని, ప్రధాన రహదారుల కేంద్రంగా ఉన్నదని తెలిపారు. వెంటనే బస్ డిపో తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

మన ఇసుక.. మన వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి : తాసీల్దార్

తిరుమలగిరి, డిసెంబర్ 24 : మండలంలోని నందాపురం ఇసుక రీచ్ నుంచి మన ఇసుక..మన వాహనం పథకానికి అనుమతి లభించిందని, మండల ప్రజలు దీని ద్వారా ఇసుకను సద్వినియోగం చేసుకోవచ్చని తాసీల్దార్ హరిప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గృహ నిర్మాణాలు, ఇతర అవసరాలకు ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్ ద్వారా ఇసుక స్లాట్ బుక్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, డిసెంబర్ 24 : రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతాంగానికి ఈ ఏడాది వానకాలం, యాసంగికి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏనుగుల వీరాంజనేయులు, కొరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, కాసాని కిశోర్, సంపత్, పిచ్చయ్య, మల్లెల వెంకన్న, భద్రయ్య, వీరయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీజాక్ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్ష వర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న గోలి హర్షవర్ధన్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 24 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ పదవికి రాజీనామా చేశానని, తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీజాక్ ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి గోలి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో మంగళవారం ఆయన ఉపాధ్యాయ సంఘాల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. తాను ముఖ్యంగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ 2025 జూన్ 12 వరకు సాధిస్తానని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. టీపీఆర్‌టీయూ తెలంగాణ అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి, టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతీలాల్‌నాయక్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు అయోధ్య, కిషన్ ప్రసాద్, రమేశ్, వస్రంనాయక్, ఉపేందర్, శంకర్‌నాయక్, సైదానాయక్, జాన్ విల్సన్, సురేందర్, శ్రీనివాస్‌నాయుడు, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, వెంకటాచారి, లింగానాయక్, వెంకటయ్య, రవినాయక్, శ్రీను పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు చేస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, డిసెంబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకొచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిని ఆశ్రితరెడ్డి అన్నారు. మంగళవారం 32 మంది మహిళలు నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అనుమానం ఉన్న 12 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్‌నాయక్, వైద్య సిబ్బంది తారమ్మ, వెంకటరెడ్డి, ఆనంద్, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

HOUSE FOR SALE

House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

CHANGE OF NAME

★I, GOURA JANGAIAH, S/o. G.Lingaiah, Age: 42 years, H.No. 5-191, Panthangi (V), Choutuppal (M), Yadadrai Bhongir (D), T.S. shall henceforth be known as GOURA JANGAIAH to GOURA VIJAY KRISHNA.
NT-1603

వధువు కావలెను

ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 24 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపునూరి : 9182777638

నకిలీ యాప్‌లు, వస్తువులపై అవగాహన కల్పించాలి

● అదనపు కలెక్టర్ రాంబాబు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, డిసెంబర్ 24 : నకిలీ వస్తువులు, యాప్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పౌర సరఫరాల అధికారి డి.రాజేశ్వర్‌తో కలిసి జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్‌లైన్ ద్వారానే కొనుగోలు చేస్తున్నారని, ఏది నకిలీదో గుర్తించడం కష్టం కాబట్టి, ప్రభుత్వ అనుమతులు ఉన్న యాప్స్, వెబ్‌సైట్‌ల ద్వారా మాత్రమే సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా నకిలీ వస్తువులు గుర్తిస్తే నల్లగొండలోని వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలని, అక్కడ వినియోగదారులకు ఉచితంగా సత్వర న్యాయం అందుతుందని చెప్పారు. ఆన్‌లైన్‌లో సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోతే గంట లోపల దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు డి.ప్రేమ్‌సాగర్, అసిస్టెంట్ డీఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, రేషన్ డీలర్లు, వినియోదారులు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కు పాదం

● సీఐ చరమంద రాజు

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న సీఐ చరమంద రాజు

నేరేడుచర్ల, డిసెంబర్ 24 : హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మాదక ద్రవ్యాల విక్రయాలు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి ఎస్ఐలతో నిర్వహించిన క్రైమ్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంతో పోలిస్తే హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. గంజాయి అక్రమ రవాణా దందాలో 4 కేసులు నమోదు చేసి 27 మంది నిందుతులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ కోసం ఉపయోగపడుతాయన్నారు. గతంలో నేరేడుచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తొలగించారని, కొన్ని కెమెరాలు చెడిపోయాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలతో సమీక్ష చేసి సీసీ కెమెరాలను పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై వివరించి వారిని చైతన్య పరుస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా నేరేడుచర్ల మండలంలోని కల్లూరు, పెంచికల్‌దిన్నె గ్రామాల్లో 25 కెమెరాలను ఏర్పాటు చేయించామని, పాలకవీడు మండల కేంద్రంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, లేకపోతే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు ఎస్ఐలు రవీందర్ నాయక్, నరేశ్, లక్ష్మీనరసయ్య ఉన్నారు.

సూర్యాపేట వాసికి రైతు నేస్తం మిద్దెతోట పురస్కారం

పురస్కారం అందుకుంటున్న రాము

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 24 : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మట్టపల్లి రాము రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న రైతు నేస్తం మిద్దె తోట పురస్కారాన్ని అందుకున్నారు. మిద్దెతోటలో మంచి ఫలితాలు సాధిస్తున్న మట్టపల్లి రాము ఈ నెల 23న గుంటూరు జిల్లా కోర్నెపాడు గ్రామంలో రైతు నేస్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులో రైతు నేస్తం ఫౌండేషన్ నిర్వాహకులు తుమ్మేటి రఘోత్తమరెడ్డి చేతుల మీదుగా రైతు నేస్తం మిద్దె తోట పురస్కారాన్ని అందుకున్నారు. రాము మిద్దె తోట పురస్కారం అందుకోవడం పట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు, విద్యావంతులు అభినందనలు తెలిపారు.

నేడు, రేపు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 24 : ఈ నెల 25, 26 తేదీల్లో రెండు రోజులపాటు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి సంతోష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని బుధ, గురువారం మార్కెట్ యార్డు, కార్యాలయానికి సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. వ్యాపారులు, రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో..

తిరుమలగిరి : క్రిస్మస్ సందర్భంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు కూడా బుధ, గురువారం రెండు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల లోపు మార్కెట్‌కు తీసుకురావాలని పేర్కొన్నారు.

30 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు

గరిడేపల్లి, డిసెంబర్ 24 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కనీస అర్హత ఉన్నవారు, టెన్త్ పాసైన వారు ఓపెన్ ఇంటర్‌ను ఒకే ఏడాదిలో పూర్తి చేసే అవకాశం కల్పిస్తున్నారని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ ఖాజా మొహిద్దీన్ తెలిపారు. ఆసక్తి గల వారికి ఈ నెల 30వరకు అడ్మిషన్లకు గడువు ఉందని, పూర్తి వివరాలకు 63049 49238 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

'కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి'

హుజూర్‌నగర్, డిసెంబర్ 24 : కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఏఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. స్థానికంగా మంగళవారం రైస్ మిల్లు కార్మికుల సర్వ సభ్య సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సమస్యలను యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్‌కేవీ జిల్లా నాయకులు పచ్చిపాల ఉపేందర్, రాము, అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

దద్దనాల చెరువు సమస్యలు పరిష్కరించాలని వినతి

హుజూర్‌నగర్, డిసెంబర్ 24 : దద్దనాల చెరువు సమస్యలను పరిష్కరించాలని ఎన్ఎస్‌యూ టౌన్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ సమస్యలను పరిష్కరించడంలో, మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపల్ అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారన్నారు. వెంటనే మురుగు కాల్వలు, అంతర్గత రోడ్లను వేయించాలని కోరారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి : సీపీఐ

నూతనకల్, డిసెంబర్ 24 : ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డులపై సంక్రాంతి పండుగ నుంచి సన్న బియ్యం ఇస్తానని ప్రభుత్వం చెబుతుందని, ముందుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికే కార్డులు కలిగిన వారి కుటుంబంలో పిల్లలు పెరిగి పెద్దవారయ్యారని, వారి పేర్లను కార్డులో చేర్చాలని ఏండ్లుగా అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వీర మల్లు, శ్రీనువాస్, రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గతే బీజేపీకి పడుతుంది

● అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేసిన బీఎస్పీ నాయకులు

సూర్యాపేటలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఎస్పీ నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 24 : దేశ ప్రజలందరికీ జాతి, లింగ బేధం లేకుండా సమాన హక్కులను కల్పించిన బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకు కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం సూర్యాపేటలో రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసిన చరిత్ర బీఎస్పీ పార్టీకి ఉందన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ చిత్రపటాన్ని, రాజ్యాంగాన్ని చూపించినా వారికి ఓటు వేసే పరిస్థితి లేదని గుర్తు చేశారు. భవిష్యత్తులో బీజేపీకి కూడా ఇది గతి పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి స్టాలిన్, బాలరాజు, మహిళా కన్వీనర్ భవాని, ప్రధాన కార్యదర్శి రాంబాబు, లక్ష్మణ్, బంటి సైదులు, బాబురావు, సురేశ్‌బాబు, రాజేశ్, లక్ష్మణ్, బన్ని, తిరుపతమ్మ, శివ, నరేశ్, మహేశ్, యాదగిరి, నాగరాజు పాల్గొన్నారు.

గౌడ సంఘం సభ్యత్వాల నమోదు


రాయిన్ గూడెంలో సభ్యత్వాలు చేస్తున్న గౌడ సంఘం సభ్యులు

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 24 : సూర్యాపేట మండలం రాయిన్‌గూడెం గ్రామ పరిధిలో మంగళవారం గౌడ సంఘం నాయకులు సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు చిత్తలూరి కృష్ణ, ముత్వాల పిచ్చయ్య మాట్లాడుతూ ప్రతి గౌడ కులస్తుడు సభ్యత్వం తీసుకోవాలని, ఇది ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్వయ్య, సైదులు, భిక్షం, వీరయ్య, ఉపేందర్, రాములు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ప్రయాణికుడి నుంచి రూ.40 వేలు చోరీ

వివరాలు తెలుపుతున్న బాధితుడు రాము

కోదాడ రూరల్, డిసెంబర్ 24 : కుమారుడికి ల్యాప్‌ట్యాప్ కొనుగోలు చేయడానికి ఖమ్మం బయల్దేరని ఓ వ్యక్తి ప్యాంట్ బ్యాక్ పాకెట్ నుంచి రూ.40వేలు చోరికి గురయ్యాయి. ఈ సంఘటన మంగళవారం కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగింది. బాధితుడు శివదాసు రాము తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడు తరణ్‌తేజ్‌కు బిహార్ రాష్ట్రం బగల్‌పూర్‌లో ఐఐఐటీలో సీటు రావడంతో అక్కడే ఎడ్యుకేషన్ లోన్‌తో వచ్చిన నగదుతో ఖమ్మంలో ల్యాప్‌ట్యాప్ కొనుగోలు చేయడానికి కోదాడ బస్టాండ్‌కు వచ్చాడు. గుర్తు తెలియని దొంగ తన ప్యాంట్ జేబులో నుంచి రూ.40 వేలు కొట్టేశాడు. ఈ విషయమై కోదాడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బస్టాండ్‌లో పనిచేయని సీసీ కెమెరాలు దొంగతనం జరిగిన తీరును తెలుసుకునేందుకు బాధితుడి బంధువులు బస్టాండ్‌లో సీసీ పుటేజీల కోసం విచారించగా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తెలిసింది. నిత్యం వందల మంది రాకపోకలు సాగించే అతి పెద్ద బస్టాండ్‌లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వాటికి మరమ్మతులు చేయకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేశారు.

జనవరి 1 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు

మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్

గరిడేపల్లి, డిసెంబర్ 24 : జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు అందుబాటులోకి వస్తాయని ఏపీజీవీబీ బ్యాంక్ గరిడేపల్లి శాఖ మేనేజర్ మల్లికార్జున్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ఏపీజీవీబీ విలీనంలో భాగంగా ఈ నెల 28నుంచి 30వరకు బ్యాంక్ సేవలను నిలిపివేయనున్నట్లు చెప్పారు. ఖాతాదారులు అత్యవసర సేవలను ఈ నెల 27వరకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ రాధాకృష్ణ, క్యాషియర్ వీర బాబు, మనీషా, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్.. మహిళ మృతి

అనంతగిరి, డిసెంబర్ 24 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ నగరానికి చెందిన రెడ్డిబోయిన సరోజిని (40) తన అత్తవారి ఊరైన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్‌గూడేనికి భర్త మల్లయ్యతో కలిసి స్నేహితుడు వీర బాబు ఆటోలో సోమవారం బయల్దేరారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం పరిధిలోని పెట్రోల్ పంపు వద్దకు రాగానే..కోదాడ వైపు వస్తున్న ట్రాక్టర్ వేగంగా ఆటోను ఢీ కొట్టింది. ఘటనలో సరోజిని అక్కడికక్కడే మృతి చెందగా మల్లయ్య, వీరబాబుకు గాయలయ్యాయి. మృతురాలి భర్త మల్లయ్య ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ సురేశ్‌పై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ లింగారెడ్డి తెలిపారు.

నేడు నేరేడుచర్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన

నేరేడుచర్ల, డిసెంబర్ 24 : రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఉదయం 11గంటలకు నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో 1.50కోట్ల రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరితా సైదిరెడ్డి మంగళవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పెద్దగట్టు జాతరకు పకడ్బందీ ప్రణాళిక

● ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

చివ్వెంల, డిసెంబర్ 24 : పెద్దగట్టు లింగమతుల జాతరను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. దురాజ్ పల్లి పెద్ద గట్టు ఆలయ ప్రాంగణాన్ని మంగళవారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 16 నుంచి 5 రోజుల పాటు జరుగనున్న జాతరకు కావలసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీసు, ప్రత్యేక పోలీసులకు సూచించారు. జాతీయ రహదారుల వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జాతర పరిసరాలు, రోడ్డు మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డీఎస్పీ రవి, రూరల్ సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఇతర సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు

మాట్లాడుతున్న మట్టిపల్లి సైదులు

మోతె, డిసెంబర్ 24 : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు